RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 39 | శుక్రవారం 5 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## త్వరలో దీదీకి మరో షాక్?

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఇటీవల కనిపించిన దృశ్యాలు పార్లమెంటులో కూడా పునరావృతం కానున్నాయా? టీఎంసీ ఎంపీలు కూడా తిరుగుబాటు బావుటా ఎగరవేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టీఎంసీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే ఈ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతస్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తృణమూల్‌కు లోక్‌సభలో 28 మంది ఎంపీలు, రాజ్యసభలో 13 మంది ఎంపీలు ఉన్నారు.

2




## ఆ వీడియోతో వివాదం.. జూన్ 6 నిరసనపై పెరిగిన ఉత్కంఠ!

ఈ నెల 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ముందు కాక్రోచ్ జనతా పార్టీ(జజీూ)కి చెందిన ఓ వీడియో తీవ్ర దుమారం రేపుతోంది. సీజేపీకి మద్దతుదారుడిగా ఉన్న ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చనీయాంశమైంది. ఈ వైరల్ వీడియోలో అమిత్ కుమార్ సింధ్ అనే వ్యక్తి నిరసనలో పాల్గొనే వారినుద్దేశించి మాట్లాడుతూ.. 'ఉద్యమ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుంటే అక్కడే అల్లర్లు చెలరేగుతాయి' అని చెప్పినట్టు తెలుస్తోంది.

2



## 17 ఏళ్లుగా నన్ను కోర్టుకు తీసుకెళ్లలేదు: లలిత్ మోదీ

ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ లండన్ నుంచి భారత్‌కు తిరిగి రావడంపై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తన ప్రాధాన్యతలు మారిపోయాయని, తాను భారత్‌కు తిరిగి వచ్చి తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఇక తనకు కనిపించడం లేదని స్పష్టం చేశారు. భారత్‌లో తనపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. లండన్‌లో ఓ మీడియా నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ పలు విషయాలను వెల్లడించారు.

2

# తెలంగాణ ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తాం




- విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తాం
- అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతాం
- ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశం
- నష్టపోయిన వారందరికీ న్యాయం చేస్తాం:మంత్రి పొన్నం
- ఉద్యమ జేపీసీలను కలుస్తాం: ఎమ్మెల్సీ కోదండరాం
- కె. కేశవరావు (కేకే)

2 లో..

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు (కేకే) స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు.





# తెలంగాణ ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తాం



విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తాం

అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతాం

ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశం

నష్టపోయిన వారందరికీ న్యాయం చేస్తాం:మంత్రి పొన్నం

ఉద్యమ జేఏసీలను కలుస్తాం: ఎమ్మెల్సీ కోదండరాం

కె. కేశవరావు (కేకే)

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు (కేకే) స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమ కారుల సంఘాలను మళ్లీ కలుస్తామన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు.

### నష్టపోయిన వారందరికీ న్యాయం చేస్తాం: మంత్రి పొన్నం

ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతా మన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

### ఉద్యమ జేఏసీలను కలుస్తాం: ఎమ్మెల్సీ కోదండరాం

ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు.

### అందరి అభిప్రాయాలతో ఉద్యమకారులను గుర్తిస్తాం: అద్దంకి దయాకర్

ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

## త్వరలో దీదీకి మరో షాక్? 20 మంది ఎంపీలు..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఇటీవల కనిపించిన దృశ్యాలు పార్లమెంటులో కూడా పునరావృతం కానున్నాయా? టీఎంసీ ఎంపీలు కూడా తిరుగుబాటు బావుటా ఎగరవేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టీఎంసీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే ఈ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతస్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తృణమూల్‌కు లోక్‌సభలో 28 మంది ఎంపీలు, రాజ్యసభలో 13 మంది ఎంపీలు ఉన్నారు. పార్లమెంటులో ఎంపీల సంఖ్యాపరంగా టీఎంసీ రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంటు వేదికగా టీఎంసీ చీలిపోతే పార్లమెంటులో ప్రతిపక్షం ప్రభావం గణీయంగా తగ్గుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కనిపించిన సీన్ రాబోయే కొన్ని రోజుల్లో పార్లమెంటులో కూడా కనిపిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. టీఎంసీ రెబల్ వర్గం బలం మరింత పెరుగుతుందని అంటున్నారు. ప్రస్తుతం తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ తమ పార్టీ ఎన్నికల గుర్తు, పార్టీ పేరును కాపాడుకునే పనిలో నిమగ్నమైనట్టు మీడియాలో వార్తలు వెలువడ్డాయి. టీఎంసీకి రాష్ట్రంలో 80 ఎమ్మెల్యేలు ఉండగా రుతుప్రత బెనర్జీ నేతృత్వంలో 58 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగరేసిన విషయం తెలిసిందే. అసెంబ్లీలో తామే అసలైన టీఎంసీ అని రుతుప్రత స్పష్టం చేయడంతో ఆయనకు ప్రతిపక్ష నేత హోదా దక్కింది. పశ్చిమబెంగాల్‌లో ఓటమి తరువాత టీఎంసీలో విభేదాలు పెరిగాయి. రాష్ట్రంలో అవినీతి, ఆర్‌జీ కార్ ఆసుపత్రి హత్యాచారం కేసులో ప్రభుత్వ తీరును సొంత పార్టీ నేతలే విమర్శించారని సమాచారం.

## ఆ వీడియోతో వివాదం.. జూన్ 6 నిరసనపై పెరిగిన ఉత్కంఠ!

ఇంటర్నెట్ డెస్క్: : అన్వేషనేత్రం ప్రతినిధి

ఈ నెల 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ముందు కాక్రోచ్ జనతా పార్టీ(జజీపీ)కి చెందిన ఓ వీడియో తీవ్ర దుమారం రేపుతోంది. సీజేపీకి మద్దతుదారుడిగా ఉన్న ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చనీయాంశమైంది. ఈ వైరల్ వీడియోలో అమిత్ కుమార్ సింధ్ అనే వ్యక్తి నిరసనలో పాల్గొనే వారినుద్దేశించి మాట్లాడుతూ.. 'ఉద్యమ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుంటే అక్కడే అల్లర్లు చెలరేగుతాయి' అని చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా.. నిరసనకారులు తమ రక్షణ కోసం పెప్పర్ స్ప్రేలు, కర్రలు వంటి వాటిని వెంట తెచ్చుకోవాలని సూచించినట్లు ఆ వీడియోలో ఉంది. పోలీసులు నిరసనను అడ్డుకునే అవకాశముందని, ఎలాంటి పరిస్థితులెదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఆ వీడియోలోని అత్యంత వివాదాస్పద భాగంలో.. 'ఇప్పటివరకు చాలా భరించాం. ఈసారి హద్దులు దాటుతాం. నేపాల్‌ను నిర్మిస్తాం' అని వ్యాఖ్యానించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ వ్యాఖ్యలపై పలువురు నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈనెల 6న భారత్‌కు రానున్నట్లు సమాచారం. అనంతరం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి.. జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టేందుకు అనుమతులు కోరనున్నట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై వివాదం చెలరేగినప్పటికీ.. తమ ఉద్యమం పూర్తిగా శాంతియుతంగానే సాగుతుందని అభిజీత్ దీప్కే అన్నారు. రాజ్యాంగంపై తనకు పూర్తి విశ్వాసముందని, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా.. జూన్ 6కు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో.. నిరసన కార్యక్రమం శాంతియుతంగా, చట్టబద్ధమైన పరిమితుల్లోనే కొనసాగుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

## 17 ఏళ్లుగా నన్ను కోర్టుకు తీసుకెళ్లలేదు: లలిత్ మోదీ

స్పోర్ట్స్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ లండన్ నుంచి భారత్‌కు తిరిగి రావడంపై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తన ప్రాధాన్యతలు మారిపోయాయని, తాను భారత్‌కు తిరిగి వచ్చి తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఇక తనకు కనిపించడం లేదని స్పష్టం చేశారు. భారత్‌లో తనపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. లండన్‌లో ఓ మీడియా నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ పలు విషయాలను వెల్లడించారు. తనకు భారత చట్టాలపై ఎలాంటి భయం లేదన్నారు. ఈ చట్టాల నుంచి తానేం పారిపోవట్లేదని, అలాంటి అవసరం కూడా తనకు లేదని తెలిపారు. అయితే భారతీయ న్యాయ వ్యవస్థలో కేసుల పరిష్కారానికి చాలా సమయం పడుతుందన్నారు. 17 ఏళ్లుగా నన్ను కోర్టుకు తీసుకెళ్లలేదని, ఇప్పుడు ఎలా అరెస్టు చేయగలరని ఆయన ప్రశ్నించారు. తనపై ఇప్పటివరకు ఎలాంటి క్రిమినల్ కేసు రుజువు కాలేదని లలిత్ మోదీ స్పష్టం చేశారు'పరారీలో ఉన్న వ్యక్తి' అని తనపై మోపిన ముద్రను ఆయన తీవ్రంగా ఖండించారు. తాను ఏ నేరంలోనూ దోషిగా న్యాయస్థానాలు తేల్చలేదని అన్నారు. తన వ్యాపార ప్రతిష్టను దెబ్బతీయడానికి మీడియానే కారణమని ఆయన ఆరోపించారు. భారత అధికారులు దర్యాప్తు కొనసాగిస్తూ, అప్పగింత మార్గాలను అనుసరిస్తున్నారని తెలిపారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న న్యాయపరమైన అనిశ్చితి, నిరంతర ఆరోపణలు నాకు స్వీయ శిక్షలుగా మారాయని, అవి తన వాణిజ్య అవకాశాలను దెబ్బతీశాయని అన్నారు. లలిత్ మోదీ 2010లో భారత్ నుంచి లండన్ కి వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ కేటాయింపులకు సంబంధించిన బిడ్ రిగ్గింగ్, మనీలాండరింగ్ ఆరోపణలు, విదేశీ మారక నిర్వహణ చట్టం ఉల్లంఘనలతో సహా అనేక ఆరోపణలను ఎదుర్కొంటున్నారు.

## అలర్ట్.. అమీర్‌పేటలో అగ్నిప్రమాదం.. ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,

అమీర్‌పేటలో ఈరోజు (గురువారం) భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ –ూ1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి అత్యవసర చర్యలు కొనసాగుతున్నాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట -- ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

## తెలంగాణకు వ్యతిరేకంగా.. పవన్ ఎప్పుడూ మాట్లాడలేదు: రాంచందర్ రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుంది..? అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు వ్యతిరేకంగా.. పవన్ ఎప్పుడూ మాట్లాడలేదని అన్నారు. ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు.

### కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి..

పవన్ కల్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కల్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు.

### నిజాలు మాట్లాడాలి..

తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్‌ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్‌ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.

### వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారు..

తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్‌ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు.

### జాబ్ క్యాలెండర్ ఏమైంది..?

కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు.

## బాల్క సుమన్ మీద ఎందుకంత కోపం..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బాల్క సుమన్ మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకంత కోపమని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కెటిఆర్ అన్నారు. వివాదాస్పద వ్యాఖ్యల కేసులో బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టై చంచల్ గూడ జైలులో ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం బాల్క సుమన్ కలిసేందుకు కెటిఆర్.. చంచల్ గూడ జైలుకు వెళ్లారు. బాల్క సుమన్ తో ములాఖత్ అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "తెలంగాణ ఉద్యమంలో బాల్క సుమన్‌పై 220 కేసులు పెట్టారు. ఇప్పుడు ఆ రికార్డులు బద్దలు కొట్టాలని చూస్తున్నారు. కాంగ్రెస్ నేతలు తగలబెట్టాలని మాట్లాడితే చర్యలు ఉండవా?. మాజీ ఎమ్మెల్యే సిద్దిపేటలో హరీష్ రావు క్యాంపు కార్యాలయంపై దాడిచేస్తే శిక్షార్హం కాదా. జడ్చర్ల ఎమ్మెల్యే అక్కడి కంపెనీని తగలబెడతా అంటే చర్యలు ఉండవా?. కాంగ్రెస్ నేతలకు ఒక నీతి, బాల్క సుమన్‌కు ఒక నీతి ఉంటుందా?. సిఎం రేవంత్ రెడ్డి అన్యాయాలపై నిలదీస్తూనే ఉంటా" అని కెటిఆర్ అన్నారు.

## కువైట్ ఎయిర్ పోర్టుపై ఇరాన్ డ్రోన్ దాడి..ఒకరు మృతి, భారీగా ఆస్తి నష్టం

కువైట్ సిటీ: అన్వేషనేత్రం ప్రతినిధి

కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఈ ఘటనలో ఎయిర్ పోర్టు ధ్వంసం కాగా.. ఒకరు మృతి చెందారు. విమానాశ్రయంలోని టెర్మినల్ 1పై డ్రోన్ దాడి చేసిన వీడియోని కువైట్ విడుదల చేసింది. ఈ దాడిలో డజన్ల కొద్దీ ప్రయాణికులు కూడా గాయపడినట్లు కువైట్ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఙ+జూ) ఒక ప్రకటన విడుదల చేసింది. గురువారం ఎయిర్ పోర్టులోని టెర్మినల్ భవనాన్ని డ్రోన్ ఢీకొనడంతో పైకప్పులోని ఒక భాగం కూలిపోలిపోయింది. ఈ ఘటనలో ప్రాణనష్టం, తీవ్ర గాయాలు, భారీ ఆస్తి నష్టం జరిగిందని డిజిసిఎ పేర్కొంది. ఈ దాడిలో మరణించిన వ్యక్తిని భారతీయుడిగా గుర్తించారు. ఈ దాడిని క్రూరమైన ఇరాన్ దురాక్రమణగా డిజిసిఎ అభివర్ణించింది.





రేపు (05.06.26) రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి షెడ్యూల్ వివరాలు

హైదరాబాద్
ఉదయం 7:30 గంటలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ కృష్ణకాంత్ పార్క్ లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.

సిద్దిపేట
ఉదయం 10:00 గంటలకు సిద్దిపేట ఐటీ టవర్ కు ఎదురుగా గల మర్పడగా అర్బన్ పార్క్ లో నిర్వహించే అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు

కరీంనగర్
మధ్యాహ్నం 12:00 గంటలకు కరీంనగర్ పట్టణంలో డీర్ పార్క్ లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.

గౌరవ తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖల మంత్రి గారి కార్యాలయం



తెలంగాణ శాసనసభ గౌరవ స్పీకర్, వికారాబాద్ శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు, గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ????


ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేస్తున్న తెలంగాణ శాసనసభ గౌరవ స్పీకర్, వికారాబాద్ శాసనసభ నియోజకవర్గ ప్రజల ప్రియ నాయకులు, గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి జన్మదిన శు భాకాంక్షలు.

మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయాలతో నిండి, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో ముందుండి ప్రజల ఆశయాలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ నాయకత్వం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజల ప్రేమాభిమానాలను ఎల్లప్పుడూ పొందాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

జన్మదినోత్సవ శుభాకాంక్షలతో...
ఇట్లు,
ఢిల్లీ రమేష్

## రాత్రి 10 గంటలకూ సైతం ప్రజాసేవలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

నకిరేకల్: "ప్రజల కోసం – ప్రజల మధ్య" అనే నినాదంతో ప్రభుత్వ విప్ ఒ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు. రోజూ ఉదయం నుండి రాత్రి వరకు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే, రాత్రి 10 గంటల సమయంలోనూ తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారంలో బిజీగా ఉన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, గూజ లెటర్లపై సంతకాలు చేస్తూ అర్హులకు వెంటనే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకున్నారు. అర్ధరాత్రి వరకు కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మెల్యే గారిని స్థానిక ప్రజలు
ఇంత గొప్ప నాయకున్ని మాకు ఇచ్చినందుకు అ భగవంతునికి
పాదాభి వందనం చేస్తూ ఎమ్మెల్యే
గారికి కృతజ్ఞతలు వందనాలు





నాగారం మండల కేంద్రానికి చెందిన పాశం శాంతమ్మ గారు మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఒ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు గారు..

## నిట్టూరులో బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

### పోలీసుల అత్యుత్సాహంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడి

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల జరిగిన ఘటనలో లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం, పోలీసుల అత్యుత్సాహం కారణంగా సామాన్య ప్రజలు బాధితులుగా మారడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు నిట్టూరు గ్రామంలో లాఠీచార్జ్ ఘటనలో గాయపడిన వారిని సర్పంచ్ భర్త ఆకుల శ్రీనివాస్ నివాసంలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, గత పది రోజులుగా చెరువు మట్టి రవాణా చేస్తున్న లారీలు గ్రామంలో అతివేగంగా సంచరిస్తున్నాయని గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. నిన్న ఒక లారీ కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో అది విరిగిపోయిందని తెలిపారు. ఘటనను గమనించిన ఆకుల శ్రీనివాస్ లారీని వెంబడించి ఆపి డ్రైవర్‌ను తీసుకువచ్చారని చెప్పారు. ఈ క్రమంలో కొందరు యువకులు మూడు లారీల అద్దాలను ధ్వంసం చేశారని, సంఘటనను చూడటానికి గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. అయితే అక్కడికి వచ్చిన పోలీసులు పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకోకుండానే గుమికూడిన ప్రజలపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేశారని ఆరోపించారు. పోలీసుల దెబ్బలకు పలువురు గ్రామస్తులు గాయపడడం వారి అత్యుత్సాహానికి నిదర్శనమని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందే కానీ, సంబంధం లేని సామాన్య ప్రజలపై బలప్రయోగం చేయడం సమంజసం కాదని దాసరి మనోహర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై గ్రామస్తులతో కలిసి పెద్దపల్లి డీసీపీకి ఫిర్యాదు చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అతివేగంగా వెళ్తున్న టిప్పర్ల కారణంగా నిట్టూరు గ్రామ ప్రజలు నిత్యం భయాందోళనలకు గురవుతున్నారని, లారీల వేగాన్ని నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధితులకు, గ్రామ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పు రాజ్ కుమార్, సతేంద్ర రాములు, మాదారపు వేణుగోపాల్ రావు, సంపత్ రావు, హరీష్, పెంచల శ్రీధర్, నామ్సాని సరేష్ బాబు, సిరవేని లవన్ కుమార్, పల్లె మధు, జక్కుల శ్రీకాంత్ తదితర నాయకులు, పాల్గొన్నారు.

## హమాలీల కూలీ రేట్ల పెంపుపై జూన్ 10లోపు నిర్ణయం తీసుకోవాలి: డీసీఎల్

### దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తి

గోదావరిఖని కూరగాయల మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్



యూనియన్ అధ్యక్షుడు, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్ తెలిపారు. జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో హోల్‌సేల్ వ్యాపారులతో పలుమార్లు జరిగిన చర్చల నేపథ్యంలో దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందన్నారు. గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్లో హోల్‌సేల్ వ్యాపారులకు దుకాణాల వారీగా హమాలీల పేర్ల జాబితాను అందజేసినట్లు తెలిపారు. హమాలీల కూలీ రేట్ల పెంపు అంశంపై జూన్ 10లోపు హోల్‌సేల్ వ్యాపారులు, హమాలీ యూనియన్ ప్రతినిధులు పరస్పర అంగీకారానికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా లేబర్ కమిషనర్ సూచించినట్లు పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని హోల్‌సేల్ వ్యాపారులను ఎం.ఏ. గౌస్ కోరారు. హమాలీల శ్రమకు తగిన ప్రతిఫలం లభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ కార్యదర్శి, ఉప సర్పంచ్

మంథని మండలం సిద్ధపల్లె గ్రామంలో చొప్పరి గాంధీ--వసంత దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ (నామకరణ) కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య, బుధవారపేట గ్రామ ఉప సర్పంచ్ బుద్దార్థి విజయ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఆకాంక్షిస్తూ కుటుంబానికి శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు
శ్రీ దామోదర రాజనర్సింహగారి
నిమర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ ఉత్తమ్ అన్న యువ సైన్యం హుజూర్నగర్ జిల్లా నాయకులు బానోత్ సాయికుమార్




కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే ఆపద్బాంధవుడు.
వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి.
శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు



మిర్యాలగూడ పట్టణానికి చెందిన సుబ్బారావు గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు., స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు..



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అందనంత దూరంలో ఆరోగ్య భారతం



**ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశం స్వయం సమృద్ధిని సాధించి ఉండవచ్చుగాక. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా చోటు సంపాదించి ఉండవచ్చుగాక. అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా దేశదేశాల నీరాజనాలు అందుకుంటూ ఉండవచ్చుగాక. కానీ, జాతి జనుల ఆరోగ్య పరిరక్షణలోనూ, వారికి సరైన పోషకాహారాన్ని అందించడంలోనూ, వైద్య సౌకర్యాలు కల్పించడంలోనూ ఇప్పటికీ వెనుకబడే ఉందన్న చేదు నిజం దేశానికి తలవంపులు తెస్తోంది. ఆసియాలోనే అత్యాధునిక వైద్య చికిత్సలను అందించే దేశాల్లో చైనా తర్వాతి స్థానం భారత్ దే. వైద్యంకోసం ఇక్కడకు వచ్చే విదేశీయుల సంఖ్య గత దశాబ్దకాలంలో ఇబ్బడిముబ్బడిగా పెరగడమే ఇందుకు నిదర్శనం. అయితే పేదలకు మాత్రం ఈ వైద్య సదుపాయాలు అందని ద్రాక్షలానే ఉంటున్నాయి. కుటుంబ నియంత్రణ, మహిళల ఆర్థిక సాధికారత, జీవనశైలి, ఆహారపు అలవాట్లు వంటి అనేక అంశాలపై తాజాగా వెలువడిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికను విశ్లేషిస్తే, ప్రజల ఆరోగ్యం మేడిపండు చందంలానే ఉందన్న వాస్తవం కళ్లముందు కనబడుతుంది. చిన్నారుల్లో మానసిక, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం. అయితే ఆరునుంచి 23 నెలల లోపు పిల్లల్లో 80 శాతం మందికి చాలినంత పౌష్టికాహారం అందడం లేదు.**

దురదృష్టవశాత్తూ నిరుపేద పిల్లల్లో అధిక సంఖ్యాకులకు కేలరీలతో కూడిన తిండి దొరుకుతోందే తప్ప, విటమిన్లు, కొవ్వులు, ఖనిజ లవణాలతో కూడిన పౌష్టికాహారం దక్కడం లేదు. పర్యవసానంగా 35 శాతం మంది పిల్లలలో రక్తంలో ట్రైగిసరైడ్ల శాతం పెరిగి, గుండెజబ్బులకు దారితీస్తోందని గత ఏడాది విడుదలైన సమగ్ర పౌష్టికాహార సర్వే సైతం కుండబద్దలు కొట్టింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికను బట్టి ఇళ్లవద్ద కాకుండా ఆసుపత్రులలో ప్రసవించే మహిళల శాతం గణనీయంగా పెరగడం చెప్పుకోదగిన శుభపరిణామమే అయినా, సాధారణ ప్రసవాలకంటే సిజేరియన్ ప్రసవాలు పెరుగుతున్నాయన్న వాస్తవం ఆందోళనకరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం 10 నుంచి 15 శాతం లోపు ఉండవలసిన సిజేరియన్ ప్రసవాలు 27.2 శాతానికి పెరిగినట్లు కుటుంబ ఆరోగ్య సర్వే స్పష్టం చేస్తోంది. మరీ ముఖ్యంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఈ రేటు 54.1 శాతంగా నమోదు కావడం ఆయా ఆస్పత్రి యాజమాన్యాల స్వార్థకాంక్షను బట్టబయలు చేస్తోంది. ఇక భారతదేశానికి చిరునామాగా మారిన మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి గాడి తప్పడం వల్ల తలెత్తే వ్యాధుల తీవ్రత కూడా ఎక్కువగానే ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. దేశ జనాభాలో 30 శాతం మంది ఊబకాయంతోనూ బాధపడుతున్నారట. ఈ రెండు వ్యాధులూ తోడైతే రక్తపోటు, గుండె, మూత్రపిండాల జబ్బులు పెరుగుతాయనేది తెలిసిందే. చిన్నపిల్లల్లోనూ ఊబకాయుల సంఖ్య అంతకంతకు పెరుగుతోందనేది మరింత ఆందోళన కలిగించే అంశం. ప్రభుత్వాల నిరంతర కృషి ఫలితంగా సాంక్రమిక వ్యాధుల విజృంభణ తగ్గినా, జీవనశైలి లోపం కారణంగా తలెత్తుతున్న వ్యాధుల నివారణలోనూ, వాటిపై ప్రజలను జాగృతం చేయడంలోనూ పాలకవర్గాలు వెనుకబడే ఉన్నాయనడానికి సర్వే ఫలితాలే తాజా నిదర్శనం. గ్రామీణ ప్రాంతాలకూ ఆరోగ్య సేవలు విస్తరింపజేయడమే లక్ష్యమని పదేపదే వల్లె వేసే పాలకులు జీవనశైలి మార్పుల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు విప్పిచెప్పడంలో శ్రద్ధ వహించడం లేదు. దిశగా కీలకమైన సేవలు అందించే అంగన్వాడీలకే రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు, జీవనశైలిలో మార్పులవల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించే బాధ్యతలనూ అప్పజెప్పడం వల్ల ఆశించిన ప్రయోజనాలు కొంతమేరకైనా నెరవేరవచ్చు. ప్రాసెస్డ్, జంక్ ఫుడ్ వల్ల తలెత్తే విపరిణమాల గురించి చిన్నారుల్లో చైతన్యం కల్పించే దిశగా ఆయా అంశాలకు పాఠ్యపుస్తకాలలో చోటుకల్పించాలి. అవసరం ఉన్నా లేకున్నా సిజేరియన్, హిస్టరెక్టమీ వంటి శస్త్రచికిత్సలను ఎడాపెడా చేస్తూ మహిళల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆస్పత్రుల ఆట కట్టించేందుకు ఇప్పుడు అమలవుతున్న చట్టాలకు మరింత పదును పెట్టవలసిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లో, 6.79 లక్షల కుటుంబాల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా రూపొందించిన తాజా కుటుంబ ఆరోగ్య సర్వేను ప్రామాణికంగా తీసుకుని ఆరోగ్య భారతాన్ని నిర్మించేందుకు నడుం బిగించడం పాలకుల తక్షణ కర్తవ్యం.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చి బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చి ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.





సచివాలయంలో మీడియా సమావేశంలో

కే.కేశవరావు, ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం కమిటీ వేసింది..దాని కోసం ఆల్ పార్టీ మీటింగ్ పెట్టడం జరిగింది..ఉద్యమకారులు గుర్తించడానికి గుర్తించిన పార్టీలతో , ఉద్యమం సంబధం ఉన్న పార్టీలతో సమావేశం ఏరియా చేయడం జరిగింది..వారు ఏం కోరుకుంటున్నారు.. ఒపినియన్ ఏంటి అనేదానిపై సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది.విద్యార్థి సంఘాలను, అడ్వకేట్ ,డాక్టర్ , ఉద్యమం తో సంబంధం ఉన్న వారిని కూడా పిలిచి మాట్లాడతాం..ఇందులో మొదటిది ఉద్యమకారులను గుర్తించడం తొలి తరం ఉద్యమకారులను గుర్తించడానికి చర్యలు తీసుకుంటాం..ఉద్యమకారుల ఐడెంటిటీ పై వర్క్ డివైడ్ చేస్తాం..సమావేశానికి హాజరైన ప్రతి పార్టీలు ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అభినందించారు..ఇది రెండవ మీటింగ్ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరి అభిప్రాయాలు తీసుకున్నాం..తెలంగాణ కు మద్దతు ఇచ్చిన పార్టీలు అని ఐక్యంగా అందరివీ తీసుకున్నాం..కమిటీ నివేదిక కు టైమ్ బాండ్ ఆలోచిస్తున్నాం..మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ అఖిలపక్ష పార్టీలను ఇద్దరి చొప్పున పిలవడం జరిగింది..పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ ,విద్యార్ , జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతాం..గాయాలు వివిధ విభాగాలు గా నష్టం జరిగిన వారికి న్యాయం చేస్తాం..కవులు ,కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తించి దీని కార్యాలయం అమరవీరుల ద్వీపం లో ప్రారంభం అవుతుంది..ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని గుర్తించాలని అందరి వద్ద సూచనలు స్వీకరించడం జరిగింది..రాజకీయాలకు అతీతంగా సలహాలు సూచనలు స్వీకరిస్తాం.. ఆన్లైన్ ఆఫ్ లైన్ లో విజ్ఞప్తులు స్వీకరిస్తాం..కోదండరాం గారు ఎమ్మెల్సీఉద్యమకారుల జెఏసీ లు ఉన్నాయి అందరిని కలుస్తాం..అన్ని యూనివర్సిటీల జేఏసి లు ఉన్నాయి వారిని కలుస్తాం.. సమావేశం ఏర్పాటు చేస్తాం..వారు మేము ఉద్యమంలో జీవితం యవ్వనం పోయిందని మమల్ని అందుకోవాలని కోరుతున్నారు..అద్దంకి దయాకర్ గారు,ఎమ్మెల్సీప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలు సబ్బండ వర్గాల తో సమావేశం అవుతాం..1969 ఉద్యమకారులను కూడా ఐడెంటిఫై చేయాలని చెప్పారు..చనిపోయిన వాళ్ళు ,గాయపడిన వారు ,కేసులు అయి జైలుకు పోయిన వారిని గుర్తించి గౌరవించుకోవాలని ముఖ్యమంత్రి గారి ఆలోచన..మొదటి దశలో రాజకీయ పార్టీల నుండి తీసుకున్నాం.. అన్ని సంఘాల అభిప్రాయాలు తీసుకుంటాం..

## నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





ఈ సందర్భంగా చర్చి నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

### పరిశుద్ధ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు..

చింతపల్లి మండలం, నెల్వలపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి వెంకటయ్య (విల్సన్ డేవిడ్) – రూతమ్మ గార్ల కుమారుడు మధు – రోజి మిల్కా గార్ల వివాహం మండల కేంద్రంలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్లో జరిగిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.






రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి జన్మదిన శుభాకాంక్షలు ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మేడి పాపన్న మాది గ గారికి. శుభాకాంక్షలు????????
మాదిగ కార్మిక విభాగ శాఖ అధ్యక్షులు
చింతా బాబుమాదిగ







3-6-2026రోజున పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియశీ కావ్య గారిని మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిని మరియు హన్మకొండ జిల్లా అధ్యక్షులు కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి గారిని మరియు జూఎషె సభ్యులు భత్తీని శ్రీనివాస్ అన్న గారిని లిహన్మకొండ జిల్లా ంషె సెల్ చైర్మన్ గా పదవీ తీసుకున్న సందర్భంగా హన్మకొండ జిల్లా ంషె సెల్ కాంగ్రెస్ పార్టీ నుండి పదవి లు స్టేట్ ంషె డిపార్ట్మెంట్ నుండి పదవులు తీసుకున్న సందర్భంగా అందరం కలిసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది
ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ంషె ఎవశ్రీశ్రీ స్టేట్ ప్రధాన కార్యదర్శి మడికోశీడ శ్రీను,ంషె ఎవశ్రీశ్రీ స్టేట్ కార్యదర్శి పుల్యాల గాంధీ,ంషె సెల్ స్టేట్ కార్యదర్శి నత్తి కార్నెల్,ంషె ఎవశ్రీశ్రీ ర్ఘ్వ ఉపాధ్యక్షులు గోవిందు శ్వేత తదితరులు పాల్గొన్నారు ఆరురీ సాంబయ్య హన్మకొండ జిల్లా ంషె సెల్ చైర్మన్




ఈరోజు నల్గొండ పట్టణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గౌరవ శ్రీ కొండేటి మల్లన్న గారిని కలిసిన సందర్భంగా ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్టిక్ చైర్మన్ గా నియామకం తర్వాత మొదటి సారి కలవడంతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసినందుకు అన్నగారికి మన్నుపూర్తిగా ధన్యవాదాలు




హనుమండ్ల గుడి లేని ఊరు లేదు ఇందిరమ్మ ఇల్లు లేని పల్లె లేదు
జై కాంగ్రెస్ జై జైయ్ కాంగ్రెస్



అన్వేష నేత్రం






రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ కులాలకు చెందిన భూముల సేకరణకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్లో మాదిగ మహాశక్తి ప్రతినిధులతో కలిసి ఆయన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మోత్కుపల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎస్సీలకు సాగుకు పనికిరాని భూములు, రాళ్లు, గుట్టలు ఉన్న భూములను ఇచ్చారన్నారు. కాలక్రమేణా దళితులు కష్టపడి ఆ భూముల్లో రాళ్లను, బండలను తొలగించేసి, సాగు దిశగా మళ్లించి, పంటలు పండించుకొంటున్నారని తెలిపారు. రానురాను ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వాలకు, భూస్వాములకు, కాంట్రాక్టర్లకు ఆ భూముల మీద కన్నేసి, ఆ భూ యజమాన్యాలకు ఎంతోకొంత డబ్బులు చెల్లించి, తిరిగి బడా కాంట్రాక్టర్లకు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల “నేను ఇబ్రహీంపట్నం,మండలం రంగారెడ్డి జిల్లా, బందరావిరాల గ్రామానికి వెళ్లాను. అక్కడి దళితులకు 135 ఎకరాల భూమిని 50 ఏళ్ల క్రితం ఇచ్చారు. ఆ భూమిలో బ్రహ్మాండంగా సాగు చేసుకొంటున్నారు. కానీ, ఆ భూమి మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం తీసుకొని కనీసం పరిహారం కూడా ఇవ్వలేదు. ఇది చాలా బాధాకరం” అని మోత్కుపల్లి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితుల చాలాచోట్ల ఉన్నాయని ఆయన వివరించారు. భూ సేకరణలో దళితుల భూములను లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్నారు. అవసరమైతే ప్రభుత్వ భూమిని, ప్రైవేట్ భూములను కొనాలని ఆయన సూచించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాదిగ మహాశక్తి నేతలు ముంజ గళ్ళ విజయకుమార్, ఆచార్య గుండె డప్పు కనకయ్య, ఆచార్య వి నతానియేల్, పల్లెల వీరాస్వామి, నర్సింహ, మురళీ, దర్శన్, శివ, యాతాకుల, గిరి, స్పెన్రెడ్,వాసు, శ్రీనివాస్, శంకర్, వంగాల అవినాష్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్డు సభ

## 3వ డివిజన్‌లో ఘనంగా నిర్వహణ

## ప్రజా భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం : కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర

**నల్లగొండ, జూన్ 4 (అన్వేష నేత్రం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లో గురువారం ప్రత్యేక వార్డు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు 3వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు చేపట్టడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలు స్థానిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, ప్రజా భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తాగునీటిని మరిగించి తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. సభలో స్థానిక ప్రజలు తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, రహదారుల మరమ్మతులు తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని





పేర్కొన్న ఆయన, ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి, శానిటరీ మరియు ప్రత్యేక సంరక్షణ చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పేర్ల అశోక్ చంద్ర, అక్కెనపల్లి స్వాతి బలరాం,పున్న జ్ఞానేశ్వరి గణేష్,గుండోబోయిన పుష్పలత,శానిటరీ ఇన్‌స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ సమాజ్ పార్టీ ( జిల్లా అధ్యక్షుల నియామకం

## బొల్లూరి కిరణ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు

**హైదరాబాద్,జూన్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా సమ సమాజ్ పార్టీ (ఎస్ఎస్‌పీ) పనిచేస్తోందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బొల్లూరి కిరణ్ కుమార్ తెలిపారు. మహనీయులు కార్ల్ మార్క్స్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పెరియార్ రామస్వామి సిద్ధాంతాలు, రాజకీయ భావజాలాల స్ఫూర్తితో సమానత్వవాద సిద్ధాంతాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ సమసమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ విస్తరణ, ప్రజా చైతన్యం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణలోని పలు జిల్లాలకు జిల్లా అధ్యక్షులను నియమించినట్లు వెల్లడించారు. ఈ నియామకాలు 2026 జూన్ 4వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు వెంటనే జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీల నిర్మాణంపై దృష్టి సారించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నియమితులైన జిల్లా అధ్యక్షులు:

బి. నవీన్ కుమార్ -- గ్రేటర్ హైదరాబాద్ (హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలు)

ఎన్. బాలరాజ్ -- నిజామాబాద్ జిల్లా

ఎం. శ్రీకాంత్ -- కామారెడ్డి జిల్లా


బి. అనిల్ కుమార్ -- నల్లగొండ జిల్లా

యు. పరశురామ్ -- యాదాద్రి భువనగిరి జిల్లా

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ,జూన్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**



జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి సమక్షంలో నల్లగొండ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ డివిజన్ అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి (సాక్షి), ప్రధాన కార్యదర్శిగా కత్తుల యాదగిరి (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా ఉయ్యాల లింగయ్య (ఆంధ్రప్రభ), చింత యాదగిరి (లోకల్ గైడ్ తెలంగాణ), తల్లమల దశరథ్ (ప్రజాపక్షం), సహాయ కార్యదర్శులుగా సయ్యద్ (మనం), కట్ట సుధాకర్ (ఈనాడు), కోశాధికారిగా సోమచంద్రశేఖర్ (మనసాక్షి)లను ఎన్నుకోగా, మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంఘం పటిష్టతకు కృషి చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పోరాటం చేస్తామని తెలిపారు. అలాగే జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.



# నల్గొండలో నూతన “ఆశ్రిత కేఫ్” ప్రారంభం

## ప్రజలకు అందుబాటులో సేవలు--పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు



**నల్లగొండ టౌన్,జూన్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

నల్గొండ పట్టణంలోని 32వ డివిజన్‌లో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన “ఆశ్రిత కేఫ్” ను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఇటువంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణకు కూడా ప్రోత్సాహం లభిస్తోందని అన్నారు. కేఫ్ ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కయుం బేగ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభమైన ఆశ్రిత కేఫ్ పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంలో సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కేఫ్ ప్రారంభాన్ని స్వాగతించారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల్లో ఆనందం

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 41వ వార్డులో కార్యక్రమం

**నల్లగొండ,జూన్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్గొండ నగరంలోని 41వ వార్డులో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల సాధికారత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వారికి ఆర్థికంగా, సామాజికంగా భరోసానిస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో 41వ వార్డు కార్పొరేటర్ వేణుగోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు చీరలు అందుకొని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలను నింపింది.



# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది:

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

## పలు డివిజన్లలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**నల్లగొండ,జూన్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10, 11, 31, 32, 33, 34, 41వ డివిజన్లలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలవాలని సూచించారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను మరింత




అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నల్గొండ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోని ఇతర నగర పాలక సంస్థలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మేయర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు, 31వ డివిజన్ కార్పొరేటర్ కౌసర్, 33వ డివిజన్ కార్పొరేటర్ రేగట్టె అండాలు లింగస్వామి, 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ నాయక్, జానయ్య, నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, నకిరేకంటి సైదులు, ఏడుదొడ్ల వెంకట్రాం రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# ఆస్ట్రేలియాలో కోహ్లికి చాలా పెద్ద ఫ్యాన్ బేస్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్‌లో వరుసగా రెండో టైటిల్ అందుకుంది. ఆర్సీబీ విజయంపై ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ హర్షం వ్యక్తం చేశారు. దాంతో పాటు విరాట్ కోహ్లిని ఆకాశానికి ఎత్తుతూ ప్రశంసల జల్లు కురిపించారు. ఆస్ట్రేలియాలో విరాట్ కోహ్లికి చాలా పెద్ద ఫ్యాన్ బేస్ ఉందని చెప్పారు. గతేడాది తాను భారత్‌కు వచ్చినప్పుడు ఆర్సీబీ తొలి కప్ అందుకుందని, ఇప్పుడు రెండో టైటిల్ సొంతం చేసుకుందని ఆయన గుర్తు చేశారు. విరాట్ కోహ్లికి ఆస్ట్రేలియాలో ఎంత పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. అక్టోబర్‌లో జరిగిన కోహ్లి ఆఖరి ఆస్ట్రేలియా టూర్‌లో ఫ్యాన్స్ ఎలా బ్రహ్మరథం పట్టారో చూశాము. కోహ్లి డకౌట్లు అయినా ఫ్యాన్స్ మాత్రం మంచి సెండాఫ్ ఇచ్చారు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కూడా విరాట్ కోహ్లి – రోహిత్ శర్మలకు ఘన వీడ్కోలు పలికింది. తాజాగా ఐపీఎల్‌లో ఆర్సీబీ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలవడంపై ఆస్ట్రేలియా ఉప ప్రధాని కోహ్లిపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ ఆర్సీబీ టైటిల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విరాట్ కోహ్లిపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆర్సీబీ విజయాన్ని, కోహ్లి ప్రభావాన్ని చూపిస్తూ భారత్ – ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాలో కోహ్లి పేరు ఎక్కువగా వినిపిస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా అతని అభిమానులు ఉన్నారని గుర్తు చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన మార్లెస్ ఆర్సీబీ విజయాన్ని రెండు దేశాల మధ్య పెరుగుతున్న రిలేషన్‌కు గుర్తుగా అభివర్ణించారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్స్‌లో కోహ్లి 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ కూడా తమ వంత పాత్ర పోషించారని గుర్తు చేశారు. "గతేడాది కూడా ఐపీఎల్ ఫైనల్ తర్వాతి రోజు నేను భారత్‌లోనే ఉన్నాను. ఈ సారి కూడా ఆర్సీబీ విజయం సాధించింది. విరాట్ కోహ్లి 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కోహ్లితో పాటు జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ కూడా కీలక పాత్ర పోషించాడు. భారత్ – ఆస్ట్రేలియా కలిసి ఎలా ముందుకు సాగుతున్నాయో చూపేందుకు ఇది ఓ ఉదాహరణ" అని మార్లెస్ అన్నారు. "ప్రస్తుతం క్రికెట్‌లో విరాట్ కోహ్లి అంటే ఓ సంచలనం. నేను చిన్నప్పటి నుంచి క్రికెట్‌ను ఫాలో అవుతున్నాను.







# 3.4 కోట్లిచ్చి ఖాళీగా కూర్చోబెట్టిన లక్నో!

లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ బౌలర్ మయాంక్ యాదవ్ ఐపీఎల్ 2026లో పూర్తిగా విఫలమయ్యాడు. గాయం నుంచి కోలుకుని వచ్చిన మయాంక్ 4 మ్యాచ్‌లు ఆడి వికెట్లేమీ తీసుకోలేకపోయాడు. లక్నో తరపున 2022 నుంచి ఐదు సీజన్లు ఆడిన మయాంక్ యాదవ్ ఓవరాల్‌గా పది మ్యాచ్‌లే ఆడాడు. ఈ పది మ్యాచ్‌లలో 9 వికెట్లు పడగొట్టాడు. అయితే మయాంక్‌ను బెంచ్‌కే పరిమితం చేసిన లక్నో.. రూ. 33.4 కోట్లను అతనికి చెల్లించింది. ఐపీఎల్‌లో ఎక్కువ హైప్ తెచ్చుకుని డగౌట్‌కే పరిమితమైన ప్లేయర్ ఎవరంటే మొదటగా గుర్తొచ్చేది మయాంక్ యాదవ్ . దేశవాళీ క్రికెట్‌లో రాణించి ఐపీఎల్‌లో అడుగుపెట్టిన మయాంక్ యాదవ్ నెట్స్‌లో మెరుపు బంతులతో కోచ్‌లను కట్టిపడేశాడు.




# టీమిండియాతో అఫ్ఘనిస్థాన్ టీ 20 సిరీస్

క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా ఒక క్రికెట్ జట్టు తమ సొంతగడ్డ మీదే అతిథి జట్టుగా మారనుంది. టీమిండియాతో అఫ్ఘనిస్థాన్ ఆడనున్న టీ 20 సిరీస్‌కు భారత్ వేదిక కానుండటం విశేషం. ఈ మేరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా.. సెప్టెంబర్‌లో భారత్‌ను హోం గ్రౌండ్‌గా చేసుకుని అఫ్ఘనిస్థాన్ జట్టు టీమిండియాతో టీ 20 సిరీస్ ఆడనున్నట్లు సమాచారం. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ సిరీస్ జరగనుందని తెలుస్తోంది. భారత్ – అఫ్ఘనిస్థాన్ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా అఫ్ఘనిస్థాన్ జట్టు భారత్‌ను హోస్ట్ చేయబోతోంది. సాధారణంగా హోస్ట్ చేసే జట్టు తమ సొంత దేశం వేదికగానే మ్యాచ్‌లు ఆడుతుంది. కానీ ఈ సిరీస్ అఫ్ఘనిస్థాన్‌లో కాకుండా భారత రాజధాని ఢిల్లీలో జరగనుంది. సెప్టెంబర్‌లో ఈ సిరీస్ జరగనున్నట్లు సమాచారం.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA





# బోయపాటి శ్రీను, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా!


దర్శకుడు బోయపాటి శ్రీను, వెంకటేష్‌తో కలిసి కొత్త సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'తులసి' సినిమా సూపర్ హిట్ అయింది. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు పూర్తయిన తర్వాత బోయపాటితో సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోయపాటి శ్రీను తన కెరీర్‌లో భారీ విజయాన్ని సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

# 'పెద్ది' కథ పడి లేచిన మనిషిది: బుచ్చిబాబు

దర్శకుడు బుచ్చిబాబు 'పెద్ది' గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం ఒక ఆటగాడి కథ కాదని, చుట్టూ ఉన్నవారిని మార్చే కథ అని తెలిపారు. అలాగే ఇది పడి లేచిన మనిషి కథ అంటూ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఐదేళ్ల గ్యాప్ తీసుకున్నానని, రామ్ చరణ్ తన కథను ఎలాంటి మార్పులు లేకుండా అంగీకరించడం గొప్ప విషయమని ఎమోషనల్ అయ్యారు. సినిమా అవుట్‌పుట్‌పై నమ్మకం వ్యక్తం చేస్తూ, తాను 100 సార్లు చూసినా చివరి 40–50 నిమిషాలు ఎమోషనల్ అవుతానని చెప్పారు.

# రాజకీయాల్లోకి ధనుష్..!?

తమిళనాడులో సినిమా రంగానికి, రాజకీయాలకు దశాబ్దాల కాలంగా విడదీయరాని బంధం ఉంది. ఎంజీఆర్, జయలలిత, విజయ్‌కాంత్ నుంచి నిన్నటి దళపతి విజయ్ వరకు ఎంతోమంది సినీ తారలు ప్రజా క్షేత్రంలోకి వచ్చి నాయకులుగా రాణించారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ఇటీవల విజయ్ 'తమిళగ వెట్రి కజగం' పార్టీని స్థాపించి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన ఈ తరుణంలో, ధనుష్ పొలిటికల్ ఎంట్రీపై ఆయన తండ్రి, ప్రముఖ సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. చెన్నైలో జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాకు, ధనుష్ రాజకీయ ప్రవేశంపై ఎదురైన ప్రశ్నకు ఆయన ఎంతో వ్యూహాత్మకంగా సమాధానమిచ్చారు. ఒకప్పుడు తమిళనాడు రాజకీయ దిగ్గజం కరుణానిధి జీవించిన గోపాలపురం, నేటి ముఖ్యమంత్రికి సంబంధించిన పోయస్ గార్డెన్ ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చునని, అది వారి వ్యక్తిగత ఇష్టమని పేర్కొన్నారు. తనకు వయసు అయిపోయింది కాబట్టి తాను రానని, కానీ భవిష్యత్తులో తన కొడుకులు ధనుష్, సెల్వరాఘవన్ లేదా తన మనవళ్లు కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టవచ్చని స్పష్టం చేస్తూ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా కస్తూరి రాజా తన పాత రోజులను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434